# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్


గురువారం | 29 మే 2025 | పేజీలు 8





- బహుదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డుకు నోటీసులు..
- నోటీసులు ఇచ్చిన షెడ్డుపై రెవెన్యూ అధికారుల టక్కుటమారాలు..
- నాడు 2024 నవంబర్ 25న పాక్షిక చర్యలే.!నిన్న బుధవారం మొక్కుబడి చర్యలే..!
- రెండు రోజులు గడువు ఇవ్వండి.. ఖాళీచేసి వెళ్తామని అక్రమార్కులు అన్నారట..
- ఉదాసీనతతో వెనుదిరిగిన రెవెన్యూ.. రెండు రోజుల్లో చర్యలు తీసుకుంటామన్న ఆర్ఐ..
- ఆరూ.2 లక్షల ఆరోపణలకు బలం చేకూర్చే విధంగానే రెవెన్యూ చర్యలు..?

- గత నవంబర్ 25న అదేతీరు..! బుధవారం (మే 28న) మొక్కుబడిగా అవే చర్యలు..
- షెడ్డులో కరెంట్ పరికరాలు ఉన్నాయనే నెపంతో ఆరు నెలలుగా కాలయాపన..
- చర్యలు తీసుకున్నట్లు అడిషనల్ కలెక్టర్‌కి ఫొటోషూట్ దృశ్యాలు పంపించిన ఎమ్మార్వో.


పెన్ పవర్

తెలంగాణ రౌండప్

2024 నవంబర్ 25న

ఆ అక్రమ షెడ్డుకు..

రూ.2 లక్షల సెటిల్మెంట్..?

ప్రస్తుతం మళ్ళీ ఇలా...

# నివేదికల కోసమే..! ఫొటోషూట్ చర్యలు



## అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ చేసినట్టా..? చర్యలు తీసుకున్నట్టా..?


బహుదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో రెవెన్యూ మొక్కుబడి చర్యలు..

-2లో

ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఒక అక్రమ షెడ్డుపై, రెవెన్యూ అధికారుల చర్యలు ఏడాదిగా మొరాయిస్తున్నాయి.. అట్టహాసంగా నోటీసులు జారీచేసిన తహశీల్దార్, ఆతర్వాత చర్యలు తీసుకోకుండా సంవత్సర కాలంగా కాలయాపన చేస్తున్నారు.. స్వయంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలను కూడా బేఖాతర్ చేస్తూ, ఫొటోషూట్ చర్యలు చేపట్టడం రెవెన్యూ అధికారుల పనితీరుకు నిదర్శనం.. మరోవైపు చర్యలు తీసుకోకుండా రూ.2 లక్షలు ముడుపులు పుచ్చుకున్నారనే ఆరోపణలకు, మరింత బలం చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారు.. 2024 నవంబర్ 25న కూల్చివేతల్లోనూ..! 2025 మే 28న (నిన్న బుధవారం) కూల్చివేతలు, అధికారుల సహకారానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 28:

# ఇద్దరు నకిలీ నక్సలైట్‌లు అరెస్టు..

## బాలానగర్ ఏసిపి పత్రికా సమావేశం..


పత్రికా సమావేశంలో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, జీడిమెట్ల సిఐ మల్లేష్, డివి..

- జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపూర్ నగర్‌లో బెదిరింపుల ఘటన..
- రూ.50 లక్షలు డిమాండ్ చేస్తూ.. ఎరుపు రంగు గుడ్డపై బెదిరింపుల లేఖ..
- ఈనెల 22న కూన రఘువేందర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసునమోదు..
- సీసీ కెమెరాల పుటేజి ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన జీడిమెట్ల పోలీసులు..
- మే 28న హెచ్‌ఎంటి అటవీ ప్రాంతంలో పోలీసులకు పట్టుబడిన నిందితులు..
- 13 దేశీయ నాటు బాంబులు, 4 సెల్ ఫోన్‌లు, బెదిరింపుల లేఖలు స్వాధీనం..

-3 లో

# పని ప్రారంభించకుండా అంచనాలు పెంచడమే ప్రజాపాలన

హైదరాబాద్ పెన్ పవర్: ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల పని ప్రారంభించకుండానే..నిర్మాణ వ్యయ అంచనాలను గణనీయంగా పెంచడమే కాంగ్రెస్ మార్క్ ప్రజాపాలన’ అని భారాస సీనియర్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఇదంతా రూ.వేలకోట్లు దండుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న నాటకమని బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. “శంకుస్థాపన చేసింది లేదు.

-2 లో



# నివేదికల కోసమే..! ఫొటోషూట్ చర్యలు..






227 లో అక్రమ షెడ్డుపై పాక్షిక చర్యలు..

## చర్యలపై స్పష్టత ఇచ్చిన ఆర్ఐ..

దుండిగల్ మండలం బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 ప్రభుత్వ భూమిలో అక్రమ షెడ్డుపై పాక్షిక చర్యల గురించి ప్రశ్నించగా.. నోటీసులు ఇచ్చిన సంబంధిత షెడ్డులో ఎలక్ట్రికల్ పరికరాలు ఉన్నాయని, రెండు రోజుల్లో ఖాళీ చేస్తామని కోరడంతో, పై అధికారులకు విషయాన్ని తెలియజేసి వెనుదిరిగినట్టు దుండిగల్ ఆర్ఐ రవికుమార్ తెలిపారు.. ఖాళీ చేయాగానే షెడ్డును కూల్చి వేస్తామని పెన్ పవర్ ప్రతినిధితో తెలిపారు.. గతంలో 2024 నవంబర్ 25న రెవెన్యూ కూల్చివేతల్లోనూ అంతకు ముందున్న ఆర్ఐ కూడా ఇదే సమాధానం చెప్పారని, ప్రస్తావించగా, తనకు ఈ ఏరియా కొత్త అంటూ సమాధానం చెప్పారు.. ఈ సారి రెండు రోజుల అనంతరం మళ్ళీ చర్యలు ఉంటాయని దుండిగల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) రవికుమార్ తెలిపారు.

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం బహదూర్‌పల్లి సర్వే నెం.227 ప్రభుత్వ భూమిలో 400 గజాల్లో నిర్మించిన సురేందర్ రెడ్డి, అక్రమ షెడ్డుపై రెవెన్యూ అధికారులు జాలీ చూపిస్తున్నారో..! లేక తీసుకున్న దానికి న్యాయం చేస్తున్నారో ఉన్నతాధికారులే తేల్చాలి.. సంబంధిత అక్రమ షెడ్డుకు 2024 మే 7న నోటీసులు ఇచ్చిన దుండిగల్ తహశీల్దార్, ఏడాదిగా చర్యలకు కాలయాపన చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది.. మరోవైపు గత నవంబర్ 25న కరెంట్ పరికరాలు ఉన్నాయని పాక్షిక చర్యలు చేపట్టిన దుండిగల్ రెవెన్యూ అధికారులు.. ఆరు నెలల తర్వాత (2025 మే 28న) కూడా బుధవారం కూల్చివేతల్లోనూ అదే సీన్ రిపిట్ చేశారు.. జేసిబిని అలా షెడ్డుపై పెట్టి కావల్సిన ఫొటోలు తీసుకుని పాక్షిక చర్యలతో వెనుదిరిగారు.. మరో హాస్యాస్పద విషయం ఏమిటంటే..! బహదూర్‌పల్లి సర్వే నెంబర్ 227 లోని అక్రమ షెడ్డును కూల్చివేసినట్టు నాలుగు ఫొటోలు, ఒక మెస్సేజ్‌ని మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి నివేదిక పంపించినట్టు తెలుస్తోంది..



GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

Office of the Tahsil,
Gandimaisamma-Dundigal Mandal.

Dated:07.05.2024.

No.B/528/2024

NOTICE UNDER SECTION 7 OF
A.P. LAND ENCROACHMENT ACT III OF 1905

To
Kum. Gaddam Sahiti Reddy D/o. G.Surender Reddy

Whereas you are reported to be un-authorized occupation of the land specified in the scheduled below, which is the property of Government. You are hereby given notice that if you desire so you may, before 2 days show cause either in person or in writing before me/the Collector why you should not addition to the full assessment on the land under section (3) (1) of the Act to the rate prescribed by or under section 3 (ii) of the act to charged a penalty for such occupation under section 5 of Act III of 1905 or and be subjected to eviction from the land and things deposited there on under section 6 of the said Act.

| Name of Village | Sy. No. and Sub-Division | Description of land | Total extent Ac-gts., | Encroached extent Ac-gts., | Nature of Occupation |
|---|---|---|---|---|---|
| Bahadurpally | 227 | Poramboke | 353-35 | 400 sq.yds (approx) | (01) Shed |

In view of the above the Girdawar of this office are directed to service and to return the served copy.

Tahsildar,
Gandimaisamma-Dundigal Mandal.

9951944277

అక్రమ షెడ్డుకు 2024 మే 7న దుండిగల్ తహశీల్దార్ ఇచ్చిన నోటీసు..

## పని ప్రారంభించకుండా అంచనాలు పెంచడమే ప్రజాపాలన

- మొదటి పేజి తరువాయి

తట్టెడు మట్టి ఎత్తింది లేదు. నిర్మాణ వ్యయాన్ని కోట్లకు కోట్లు పెంచడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది. 2024 జులై 24న ఆదిలాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రూ.80-100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తామని ప్రకటిస్తే..అదే సంవత్సరం అక్టోబరు 11న సీఎం రేవంత్‌రెడ్డి రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో రూ.125 కోట్లతో ఈ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ నెల రెండో వారంలో వివిధ జిల్లాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.135- 150 కోట్లతో టెండర్లు ఖరారు చేశారు.

ఈ నెల 27న 20 స్కూళ్ల నిర్మాణానికి రూ.4,000 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ జీవో96 జారీ చేశారు. అంటే ఏ పని మొదలు కాకుండానే ఒక్కో స్కూల్ అంచనాలను రూ.200 కోట్లకు పెంచారు" అని పేర్కొన్నారు.

పత్రికా సమావేశంలో నకిలీ నక్సలైట్‌లను ప్రవేశ పెట్టిన పోలీసులు..



# ఇద్దరు నకిలీ నక్సలైట్‌లు అరెస్టు

## బాలానగర్ ఏసిపి పత్రికా సమావేశం..



పత్రికా సమావేశంలో బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, జీడిమెట్ల సిఐ మల్లేష్, డిఐ..



నిందితులను నుండి స్వాధీన పరచుకున్న నాటు బాంబులు, సెల్ ఫోన్‌లు..

- జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని షాపూర్ నగర్‌లో బెదిరింపుల ఘటన..
- రూ.50 లక్షలు డిమాండ్ చేస్తూ.. ఎరుపు రంగు గుడ్డపై బెదిరింపుల లేఖ..
- ఈనెల 22న కూన రఘువేందర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసునమోదు..
- సీసీ కెమెరాల పుటేజి ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన జీడిమెట్ల పోలీసులు..
- మే 28న హెచ్ఎంటి అటవీ ప్రాంతంలో పోలీసులకు పట్టుబడిన నిందితులు..
- 13 దేశీయ నాటు బాంబులు, 4 సెల్ ఫోన్‌లు, బెదిరింపుల లేఖలు స్వాధీనం..

**జీడిమెట్ల, పెన్ పవర్, మే 28:** సులభంగా డబ్బు సంపాదించాలనే తప్పుడు ఆలోచనతో, నక్సలైట్లుగా అవతారమెత్తి, బెదిరింపు లేఖలతో రూ.50 లక్షలు డిమాండ్ చేసి కటకటాల పాలైన ఘటన జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.. బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి నిర్వహించిన పత్రికా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం..అడ్డదారిలో డబ్బులు సంపాదించాలనే ఉద్ధేశ్యంతో అద్దెకున్న ఇంటి యజమానినే మావోయిస్టుల పేరుతో, బెదిరింపుల లేఖరాసి రూ. 50 లక్షలు డిమాండ్ చేశారు.. జీడిమెట్ల పియస్ పరిధి షాపూర్ నగర్‌లో నివాసముండే కూన రాఘవేంద్ర గౌడ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇద్దరు నిందితుల ను (నకిలీ నక్సలైట్‌లు) అరెస్ట్ చేశారు.. భాదితుడు కూన రాఘవేంద్ర గౌడ్ ఇంట్లోని సీసీ విజువల్స్ ఆధారంగా కిరాయికి ఉంటున్న ఎర్రం శెట్టి రాజు (33) గా గుర్తించారు... అతనిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా, ప్రధాన నిందితుడు తన స్నేహితు డు కందురెల్లి రాజు (24) ను రప్పించాడు.. ఇద్దరు కలసి మావోయిస్టుల పేరుతో లేఖ రాసి ఇంట్లోని తులసి మొక్కను పీకి పారేసి 50 లక్షలు ఇవ్వక పోతే నీకొడుకును చంపుతామని బెదిరింపుకు పాల్పడినట్లు గుర్తించారు.. వీరు విజయవాడ గన్నవారానికి చెందిన పాత నేరస్తులుగా గుర్తించారు.. ఇద్దరు నిందుతులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి,13 చిన్న పాటి నాటు బాంబులు,4 సెల్ ఫోన్‌లు, 2 బెదిరింపు లేఖలు స్వాధీనం చేసుకున్నారు.. వీరు నాటు బాంబులను విజయనగరంలో కొనుగోలు చేసినట్లుగా విచారణలో తేలింది..

దీంతో వీరిని అరెస్టు చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు జీడిమెట్ల పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు..

ఈ కేసును ఏసీపీ నరేష్ రెడ్డి, పర్యవేక్షణలో ఇన్‌స్పెకర్ మల్లేశ్, డిఐ కనకయ్య, ఎస్ఐ ప్రేం సాగర్, కానిస్టేబుళ్లు నరేష్, రవి నాయక్, వెంకటేష్ కలిసి విజయవంతంగా ఛేదించారు.సరైన ఇంటెలిజెన్స్, టెక్నికల్ అనాలసిస్ ఆధారంగా సమాచారం సేకరించి, కేసును ఛేదించినందుకు పోలీస్‌లను ప్రశంసించారు.

# జ్యువెలరీ షాప్ దొంగను పట్టుకున్న పోలీసులు.

● ప్రత్యేకంగా అభినందించి రివార్డ్ అందించిన డి.ఎస్.పి. రవీందర్ రెడ్డి.



హైదరాబాద్ పెన్ పవర్:మణుగూరు పట్టణంలో గత కొద్ది రోజుల క్రితం శ్రీవారి జువెలరీ అనే షాపులో దొంగతనం జరగా అందుకు సంబంధించి కేసు నమోదు చేసిన పోలీసు అధికారులు దర్యాప్తు చేపట్టగా ఎట్టకేలకు దొంగని పట్టుకున్నారు అందుకు సంబంధించి మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు మెయిన్ రోడ్ నందు గల శ్రీవారి జువెలర్స్ షాపులో ఒక్కరు మాత్రమే ఉండడం గమనించి ఒక వ్యక్తి మాస్క్ వేసుకొని షాపు లోపలికి వెళ్లి షాప్ లో పనిచేస్తున్న ఆమెతో మాటల్లో పెట్టి షాపులో నుండి బంగారు ఆభరణాలు సుమారు 132 గ్రాములు గల బాక్స్ ను దొంగిలించారు. షాపు యజమాని దేవతా శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం డిఎస్పి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో ఇంచార్జ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రసాద్ సిసిఎస్ ఎస్ఐ రామారావు మూడు బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం సీసీటీవీ ఫుటేజీ, లాడ్జిలు వెతకడం ప్రారంభించారు.
ఈ క్రమంలో నిన్న అనగా 27 వ తేదీన ఎస్ఐ ప్రసాద్ తన సిబ్బంది రామారావు, కొర్ర బాలులతో హనుమాన్ టెంపుల్ దగ్గర్లో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి పోలీసు వారిని చూసి భయపడి పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని వెంబడించి, పట్టుకొని విచారించగా తన పేరు గొర్రెల సత్యనారాయణ తను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆకివీడు, భీమవరం జిల్లా కు చెందిన వాడని చెప్పి తాను మణుగూరు శ్రీవారి జువెలరీ షాప్ లో చేసిన దొంగతనం ఒప్పుకొని అందులో నుండి తీసిన బంగారం చైన్లు -6 నల్లపూసల గొలుసు-1 బేబీ రింగ్స్ 5 సుమారు 132 గ్రాముల బరువు గల వాటిని తీసి చూపించినాడు, అంతేగాక తాను అంతకుముందు వరంగల్ సాయి గణేష్ జువెలరీ షాపులో దొంగతనం చేసిన చిన్న చిన్న బంగారం చెవి కమ్మలు 20 జతలు సుమారు 30 గ్రాములు కూడా చూపించినాడు. గొర్రెల సత్యనారాయణ సుమారు 35 పైగా రెండు రాష్ట్రాలలో బంగారు షాపులలో దొంగతనం కేసులు నమోదు అవ్వడం జరిగిందనీ మణుగూరు, వరంగల్ తో పాటు తిరుపతి, కర్నూల్ ప్రాంతాలలో దొంగతనాలు చేసినట్టు నేరాలు ఒప్పుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం నిందితున్ని మణుగూరు కోర్టులో ప్రవేశపెట్టడం జరుగుతుందనీ ఈ కేసును ఛేదించిన ఇంచార్జ్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ప్రసాద్, సిసిఎస్ ఎస్ఐ రామారావు సిబ్బంది రామారావు, బాలు సిసిఎస్ సిబ్బంది వెంకట్ నారాయణ, విజయ్ లను డిఎస్పి రవీందర్ రెడ్డి అభినందించి రివార్డ్ లను అందించారు.

# జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య.




– దాడులను ఖండించిన జర్నలిస్టుల ఐక్యవేదిక..

హైదరాబాద్ పెన్ పవర్:గత కొంతకాలంగా జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ భద్రాచలం జర్నలిస్టులు అత్యవసర సమావేశం జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ హరిత టూరిజం హోటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాత్రికేయులు పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ జరుగుతున్న పరిణామాలపై కథనాలు ప్రచురించిన పాత్రికేయులపై అనేక రకాల బెదిరింపులు, దాడులు చేయడం, కేసులు పెట్టడం సమంజసం కాదని, అధికారులైన, అనధికారులైన ఖండించాల్సిన విషయమేనని, సమస్య పాత్రికేయుని దృష్టికి వస్తే తప్పకుండా వార్త ప్రచురించే హక్కు ఉంటుందని దానిపై వివరణ ఇవ్వకుండా వింత పోకడలు పోవడం ఎవరికీ శ్రేయస్కరం కాదని ఆయన అన్నారు.
సీనియర్ పాత్రికేయులు, మోబగాపు ఆనంద్ మాట్లాడుతూ...మీడియా హక్కులను అడ్డుకునే అధికారం ఎవ్వరికీ లేదని,అక్రమ కేసులు బనాయిస్తే చూస్తూ ఊరుకోమని,మీడియా ఐక్యత కోసం అందరూ కలిసి కట్టుగా వెళ్లాలని కొందరు అధికారుల వైఖరి పై ఉన్నతాధికారులకు వినతిపత్రం అందచేయాలని,సమస్యను సామరస్యంగా సాధించుకోవాలని కోరారు.
సీనియర్ రిపోర్టర్ తమ్మల రాజేష్ మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయ రంగానికి ఒక విశిష్టమైన ప్రాముఖ్యత ఉందని అది తెలియకుండా కొంతమంది రిపోర్టర్లను ఇబ్బందులకు గురి చేయడం వారిపై కేసులు పెట్టడం ఎట్టి పరిస్థితుల్లో భావ్యమైన పద్ధతి కాదని ఆయన అన్నారు.
ఎలక్ట్రాన్ మీడియా రిపోర్టర్ చెట్టి జస్వంత్ మాట్లాడుతూ వ్యవస్థలో అధికారులపై ఆరోపణ చేస్తే వివరణ ఇచ్చుకోవాలి కానీ పాత్రికేయులను బెదిరించే విధంగా కేసులు పెట్టడం వ్యక్తిగత జీవితాలను ప్రశ్నించే విధంగా నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఈ విషయంపై జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, ఎస్సీ కమిషన్, హైకోర్టులో ఫిర్యాదులు చేస్తామని, ఆయన అన్నారు. సీనియర్ పాత్రికేయులు తోట మల్ల బాలయోగి మాట్లాడుతూ పాత్రికేయులపై కేసులు పెట్టడం సమంజసం కాదని, మరోసారి ఇటువంటి సంఘటన జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ పాత్రికేయులు కుప్పాల నాగరాజు, పండా ఆనంద్ లు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ అనేక ప్రజా సమస్యలపై తమ పేపర్లలో టీవీలలో ప్రచురిస్తూ సమస్యలను ప్రభుత్వానికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తున్న పాత్రికేయులపై కేసులు పెట్టడం పాత్రికేయ రంగాన్నే అవమానించడం అవుతుందని, ప్రభుత్వం, అధికారులు జర్నలిస్టులతో కలిసి పనిచేయాల్సిన అవసరం ఉండగా నేడు అందుకు విరుద్ధంగా కొంతమంది ఇబ్బంది పెడుతున్నారనే వార్తలు రావడం మంచి పరిణామం కాదని, మరోసారి ఇటువంటి జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా వారిపై ఉందన్నారు.
సీనియర్ పాత్రికేయులు పిల్లిరాజు,తోకల నాగేశ్వరరావు,పోకల శ్రీనివాస్, మా మురళి, రేపాక రామారావు, , సంతోష్ , రామాచారి, బాల కిరణ్ భూక్య రంజిత్ , సాయి కౌశిక్ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడిని పెట్టే కేసులను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలని, తప్పు జరిగితే సరిదిద్దుకోవాల్సింది పోయి ఎదురు దాడి చేయడం మూర్ఖత్వమని, అన్నారు
ఈ సమావేశానికి భద్రాచలంతో పాటు పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో పలువురు జర్నలిస్టులు తమ సమస్యలను స్పష్టంగా వ్యక్తపరిచారు. వారు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై చర్చించుతూ, జర్నలిస్టుల ఐక్యత, రక్షణ, గౌరవం, భద్రత చాలా అవసరమని హితవు పలికారు.
జర్నలిస్టులపై పెట్టబడుతున్న అక్రమ కేసులపై వ్యతిరేకంగా తీర్మానం చేయగా,
ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులతో పాటు వివిధ మీడియా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.



హైదరాబాద్ పెన్ పవర్:భద్రాచలంలో కూనవరం రోడ్డులో స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా వారి విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,అరికెల తిరుపతిరావు, పెద్దినేని శ్రీనివాస్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, బండారు నాగేశ్వరరావు, రాజశేఖర్, పుల్లగిరి నాగేంద్ర, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆకుల వెంకట్,తోట నరేష్, జమీర్ తదితరులు పాల్గొన్నారు...

## మునుకుంట్ల వారి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం.



హైదరాబాద్ పెన్ పవర్:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన మునుకుట్ల వెంకటేశం నాగరాజు వారి కుమార్తెకు మిన్నీ, కుమారుడు రిక్కు కు నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి వచ్చిన బంధువులకు గ్రామ పెద్దలకు స్నేహితులకు అభిమానులకు మిన్నీ, రిక్కు లా తాతగారు నాయనమ్మ మునుకుంట్ల నరసింహా సుశీల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచిన కేంద్రం ప్రభుత్వం.

- బిజెపి పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మంద నరసింహ ముదిరాజ్ సంగం గ్రామం.



**హైదరాబాద్ పెన్ పవర్:**మంద నరసింహ మీడియాతో మాట్లాడుతూ 14 ఖరీఫ్ పంటలకు కనీసం మద్దతు ధర,
వరి క్వింటాల్‌కు రూ. 69 పెంపు.
జొన్నలు రూ. 328,
సజ్జలు రూ. 150 పెంపు.
రాగులు రూ. 596,.
వేరుశెనగ రూ. 480 పెంపు.
మొక్కజొన్న రూ. 175.
కందిపప్పు రూ. 450 పెంపు.
పెసర్లు రూ. 86.
మినుములు రూ. 400 పెంపు.
పొద్దుతిరుగుడు రూ. 441.
సోయాబీన్ రూ. 436.
కుసుములు రూ. 579.
ఒలిసెలు రూ. 820 పెంపు.
బిపత్తి క్వింటాల్‌కు రూ. 589 పెంచిన కేంద్రం... ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## ఘనంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పలాభిషేకం.



**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో.భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల కిసాన్ మోర్చా, మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు పండించే పంటల పైన మద్దతు ధర ప్రకటించినందుకుగాను గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారికి వలిగొండ మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ గారు, బందారపు లింగస్వామి గారు, బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాది రెడ్డి , రాచకొండ కృష్ణ , మంద నరసింహ ముదిరాజ్,కందుల తానేష గౌడ్, వలిగొండ మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కట్ట దానయ్య,వలిగొండ మండల బిజెపి నాయకులు మైసొల్ల రామ నర్సు, బచ్చుశ్రీనివాస్, లోడే లింగస్వామి గౌడ్, గంగాధర్ దయాకర్, పెన్నింటి నరేందర్ రెడ్డి, బొడిగెఆనంద్, రాధారపు మల్లేశం, బై రు మల్లేశం, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, బుంగమట్ల మహేష్, అప్పి శెట్టి సంతోష్, కీర్తి వెంకటేశం, అమానగంటి శివకుమార్, జంగయ్య, రమేష్, శ్రీధర్ , రైతులు, తదితర కార్యకర్త బంధువులు పాల్గొన్నారు.

# శ్రీనివాస ఎరువుల దుకాణాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**హైదరాబాద్ పెన్ పవర్:**చేగుంట మండల కేంద్రంలో బుధవారం నాడు శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు
ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ రిజిస్టర్స్ ను మరియు ఎరువుల నిలువలనున బుక్ లను పరిశీలించారు
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లాలో రైతులకు ఎరువులు విత్తనాలు పురుగుమందులు సకాలంలో నాణ్యమై అందే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నకిలీ విత్తనాలను నియంత్రణలో భాగంగా
వ్యవసాయ ,పోలీస్ శాఖల సమన్వయంతో టాస్క్ ఫోర్స్ బృందాల షురూ చేసి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విత్తనాలు ఎరువులు, పురుగుమందుల షాపుల యజమానులు ఎక్స్పరి డేట్ లోపు అమ్మాలని, నకిలీ విత్తనాల అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామన్నారు. జిల్లాలో పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా సూచించిన నాణ్యమైన పత్తి విత్తనాలు ఉపయోగించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అవసరానికి అనుగుణంగా పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు సూచించారు.
రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వీడియో కాన్ఫరెన్స్




ద్వారా నకిలీ విత్తనాలపై ఉక్కు పాదం మోపాలని నిరంతర తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు సూచించడం జరిగింది అన్నారు, నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారని సూచించారు.
జిల్లావ్యాప్తంగా యూరియా 8,115 మెట్రిక్ టన్నులు, డి ఏ పి 745 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2,738మెట్రిక్ టన్నులు, పొటాష్ 450మెట్రిక్ టన్నులు, సూపర్ ఫాస్పేట్ 280మెట్రిక్ టన్నులు అన్నీ కలిపి 12326 మెట్రిక్ టన్నుల ఎరువులు జిల్లా వ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయన్నారు.
ఎరువులను ప్రాథమిక సహకార సంఘాలు అగ్రో రైతుసేవా కేంద్రాలు డిసిఎంఎస్ కేంద్రాలు మరియు ప్రైవేటు దుకాణాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు
అందరు డీలర్లు తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండాలని ఎరువుల నియంత్రణ చట్టం 1985 నియమ నిబంధనలు పాటిస్తూ, పి ఓ ఎస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని వివరించారు.
ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు, అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత లేకుండా అందించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు
ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో విలేకరులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.



- టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి.

**హైదరాబాద్ పెన్ పవర్:** షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఎన్నో దశాబ్దాలుగా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా సేవలందిస్తూ ప్రజల సమస్యలను వెలికి తీసే విలేకరుల పరిస్థితి దయనీయంగా మారిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కర్ర అనిల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.
బుధవారం పినపాక మండలంలోని బయ్యారం క్రాస్ రోడ్‌లో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిల్ రెడ్డి మాట్లాడుతూ "జర్నలిస్టులు నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమై ఉంటారు. అయినప్పటికీ వారికి కనీస అవసరాలు, ఉనికికి అవసరమైన సౌకర్యాల్లేవు. ముఖ్యంగా షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న అర్హులైన విలేకరులకు ఇళ్ల స్థలాలను ప్రభుత్వం కేటాయించాలి. వీరి జీవన భద్రత కోసం యూనియన్ పోరాడుతుంది," అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలకు చెందిన విలేకరులకు సభ్యత్వ ధ్రువపత్రాలు అందజేశారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పూదోట సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు చిర్రా శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు డి. రవికుమార్, జిల్లా సహాయ కార్యదర్శి శీరపు సాయిసంపత్ రెడ్డి, జిల్లా ఈసీ మెంబర్ పుష్ప గిరి, టిడబ్ల్యూజేఎఫ్ సీనియర్ నాయకులు తూనాటి నరసింహారావు, వెంకటరమణ, గుండు నరసింహమూర్తి పాల్గొన్నారు.
అలాగే, సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కొంపెల్లి సంతోష్, కార్యదర్శి రాజశేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మరింత జోష్‌గా మార్చారు.
ఈ సందర్భాన్ని ఉపయోగించుకుని విలేకరుల సంక్షేమానికి అంకితమైన టి డబ్ల్యూ జె ఎఫ్ అనేక అంశాలను ప్రస్తావించి, ఏజెన్సీ ప్రాంతాల్లో మీడియా వర్గాలకు రావలసిన గుర్తింపుపై ప్రభుత్వాన్ని కోరింది. కార్యక్రమం నూతన శక్తిని, ఉత్తేజాన్ని అందించినదిగా పాల్గొన్న జర్నలిస్టులు అభిప్రాయపడారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జనరల్ బాడీ సమావేశం.



- మత్స్యశాఖ సంఘం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలి.
- అంబటి వెంకటే శం.

**హైదరాబాద్ పెన్ పవర్:**మండల పరిధిలోని వేములకొండ గ్రామంలోని గ్రామపంచాయతీలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని డిఎఫ్ఓ అధికారి రాజారాం సమక్షంలో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు అంబటి వెంకటేశం మాట్లాడుతూ చెరువులో చేపలు పట్టడానికి జనరల్ బాడీ సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ సమావేశంలో పూర్తిస్థాయిలో సభ్యులందరూ హాజరై మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకే చేపలు పట్టడానికి తీర్మానం చేశామని తెలిపారు మా సంఘం సభ్యులందరి కోరిక మేరకు జిల్లా కలెక్టర్ చెరువులో చేపలు పట్టడానికి అనుమతి ఇవ్వాలని వారు కోరారు వేములకొండ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అభివృద్ధి చెందాలంటే సొసైటీ ఎన్నికలు జరిగితే గ్రూపులు లేకుండా అందరం కలిసికట్టుగా ముందుకు పోయి సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ప్రభుత్వం అధికారులు స్పందించి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు త్వరగా జరిపించాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అంబటి యాదగిరి పూస లక్ష్మయ్య దీటి నరసింహులు గంగదారి శ్రీను అంబటి సతీష్ మల్లమ్మ భాగ్యలక్ష్మి శ్రీను సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# కులంతో కాదు.. విద్యతోనే గుర్తింపు

**హైదరాబాద్ పెన్ పవర్:**ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే పరిసరాలు, మౌలిక వసతులు కూడా బాగుండాలని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బంజారాహిల్స్ లోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో గురుకులాల విద్యార్థులకు బహుమతులను ప్రధానం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..విద్యా సంస్థలలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నామన్నారు.. తాను చదివింది అంతా ప్రభుత్వ స్కూల్ లోనే అని, అయితే నేడు ప్రైవేట్ స్కూల్ లో ఎక్కువ మంది చదువుతున్నారని వివరించారు.. దీనిపై అందరూ విశ్లేషించుకోవాలని కోరారు. ..ఇక ఖాసిం మా ఊరు అతను..చదివింది ప్రభుత్వ బడిలోనే, అప్పుడు ఆయన ఉస్మానియా యూనివర్సిటీ ప్రిన్సిపాల్ అయ్యాడని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మక కలిగించాలని సూచించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లో ఉందన్నారు.. అందరూ జీవితంలో రాణించేలా చదువుకోండి.. పిలిస్తే పలికేలా నేను ఉంటా.. పని చేస్తా.. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. అలాగే, ప్రజా ప్రభుత్వంలో దళిత బిడ్డలకు పట్టంకట్టామన్నారు. కులం వల్ల ఎవరికీ సమాజంలో గుర్తింపు రాలేని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

మీరు ఓటేస్తే.. సిఎం అయ్యా..

సీఎం అంటే గాలి నుంచి ఉడి పడలేదు అన్నారు. మీ మధ్యలో ఉంట .. మీతోనే ఉంటానని పేర్కొన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఆశీర్వదించండం వల్లే తాను ముఖ్యమంత్రి అయ్యానని అన్నారు.. అందుకే వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.. విద్యార్ధి దశలో మొదటి 25 ఏళ్ల కష్టపడితే.. మరో 75 ఏళ్లు సంతోషంగా ఉండొచ్చు అన్నారు. అట్రాక్షన్ లో పడి లైఫ్ డివిఎట్ కాకండి అని విద్యార్ధులకు సూచించారు. అలాగే, మీ తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి తేకండి అని కోరారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీల పిల్లలకు చదువులు వద్దు.. కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారన్నారు. దళితులు, బీసీలు.. గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్టుగా మాజీ సీఎం కెసిఆర్ వ్యవహరించారని రేవంత్ పేర్కొన్నారు%ా% తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై ఆయన నీళ్లు చల్లారన్నారు. . మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారని మండిపడ్డారు%ా% ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తు చేశారు.. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉందన్నారు. . సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాల భర్తీ త్వరగా జరగకుండా కొందరు కుట్రలు చేస్తున్నారని , అటువంటి వారిని ప్రజలు నిలదీయాలని పిలుపు ఇచ్చారు.. నోటికాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్టుగా కేసులు వేస్తున్నారని విమర్శించారు..

గతంలో , కేసీఆర్ దళితులను అవమానించారని అంటూ .. కానీ, ఇప్పుడు మా గడ్డం ప్రసాద్ కుమార్ నీ మైక్ అడిగి మాట్లాడేలా చేసింది తామేనని సీఎం రేవంత్ చెప్పారు. అక్కడ తప్పించుకున్నా.. ఇక్కడ తప్పించుకోలేక పోయాడు కేసీఆర్ అని ఎద్దేవా చేశారు.

# గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందనపల్లి పంచాయతీ కార్యదర్శి ఎర్రోజుల చంద్రమౌళి(58) ఇవాళ గుండెపోటుతో మృతిచెందాడు. మృతుడు ఇంట్లో కుర్చీలో కూర్చుని గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. గత రెండు సంవత్సరాలుగా ఇందనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న చంద్రమౌళి గ్రామ ప్రజలతో, అధికారులతో కలివిడిగా ఉండేవారు. మృతుడు జగిత్యాల జిల్లా వాసి. మృతునికి భార్య పద్మతో పాటు కుమారుడు ఉదయ్, కుమార్తె మేఘన ఉన్నారు.

చంద్రమౌళి మృతిచెందడంతో ఆయన భార్య, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుని కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేస్తూ అన్ని విధాలుగా ఆదుకుంటామని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లాకావత్ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మృతదేహాన్ని ఎంపీడీవో హుమార్ షరీఫ్, ఎంపీఓ జలంధర్, పలువురు పంచాయతీ కార్యదర్శులు పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.

# మానవత్వం చాటుకున్న ఆర్టీసీ డ్రైవర్.

## ప్యాసింజర్ పోగొట్టుకున్న 1 లక్ష రూ" డిపోలో అప్పగించిన మహేష్.




**హైదరాబాద్ పెన్ పవర్:**మణుగూరు డిపోలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఇల్లటూరి మహేష్ మంగళవారం మణుగూరు నుండి అమలాపురం డ్యూటీకి వెళ్లి తిరిగి మణుగూరు డిపో కి బయలుదేరి వస్తున్న క్రమంలో బస్సులో ప్రయాణిస్తున్న అశ్వరావుపేటకు చెందిన ప్యాసింజర్ లక్ష రూపాయలు నగదు ఉన్నటువంటి పర్సు బస్సులో పడిపోవడంతో, ఈ విషయాన్ని బాధితుడు ఆర్టీసీ అధికారులకు తెలియజేయడంతో మహేష్ బస్సులో తనిఖీ చేయగా దొరికిన పర్సును గమనించిన డ్రైవర్ మహేష్ దానిలో లక్ష రూపాయలు నగదు ఉండడంతో వాటిని మణుగూరు డిపోసెక్యూరిటీ అధికారులకు అప్పగించాడు. బుధవారం ఉదయం బాధితుడికి లక్ష రూపాయలు అందజేసిన ఆర్టీసీ అధికారులు. పోగొట్టుకున్న లక్ష రూపాయలను తిరిగి ప్యాసింజర్ కు అందజేసిన డ్రైవర్ మహేష్ ని, ప్యాసింజర్, మరియు ఆర్టీసీ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

# గొరక్షణ చట్టం అమలుకు వినతి పత్రం అందజేసిన, బీజేవైఎం విశ్వహిందూ నాయకులు





**హైదరాబాద్ పెన్ పవర్:** లిగో రక్షణ చట్టం అమలు చేయాలని వినీతిపత్రం అందజేసిన చేగుంట మండల నాయకులు.బీజేవైఎం. విశ్వహిందూ పర్శత్. బజరంగ్ దళ్. బీజేపీ.గోరక్షణ చట్టం అనేది భారతదేశంలో గోవులను రక్షించడం మరియు వాటి సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్న చట్టం ఈ చట్టం వివిధ రాష్ట్రాలలో వివిధ రూపాలలో అమలు చేయబడింది గోవులను హింస నుండి రక్షించడం గోవులను అక్రమంగా రవాణా చేయడం మరియు వధించడం నిషేధించడం, గోవుల జీవితాలను రక్షించడం గోవుల పట్ల కరుణ మరియు సహానుభూతిని పెంపొందించడం, గోవుల సంరక్షణ, చట్టం అమలు పకడ్బందీగా అమలు చేయాలని, చేగుంట ఎమ్మార్వో, కు మరియు, చేగుంట, ఎస్సై చైతన్యకుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు, ఈ కార్యక్రమంలో, రాష్ట్రఓ ఓబిసి సెల్ మెంబర్, కర్ణం గణేష్ రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ గోవింద్, బిజెపి మండల ఉపాధ్యక్షులు సాయిబాబా,

విశ్వవిందు కండ, సోమ సురేష్, మాజీ అధ్యక్షులు భూపాల్, బీజేవైఎం, మండల అధ్యక్షులు, చంద్రశేఖర్ గౌడ్, మీడియా ఇంచార్జ్ నాగరాజు, హరిశంకర్, తదితరులు పాల్గొన్నారు,దఆ

# శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు




**హైదరాబాద్ పెన్ పవర్::**శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మ పదంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు(28.05.2025) శ్రీ శారద కళాక్షేత్రం, తూర్పుగోదావరి వారిచే సాంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్య కళారాధన వేదిక వద్దా ఈరోజు సాయంకాలం నుండి ఈ సాంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో మహాగణపతిం, లింగాష్టకం, జ్యోతిర్లింగాకార, శివ స్తుతి, దేవి స్తుతి, పార్వతీ వల్లభాష్టకం తదితర గీతాలకు అష్టకాలకు. జ్ఞాన శ్రీ, ప్రసన్న, ఆధ్యా శ్రీ తదితరులు నృత్య ప్రదర్శన చేయడం జరుగు తోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు హరికథ, బుర్రకథ, సాంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తి రంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామి అమ్మవార్లకు ఆయా కైకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సాంప్రదాయ కలల పరిరక్షణలో భాగంగా ఈ నిత్య కళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## జంగారెడ్డిగూడెం పట్టణములో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి సన్నిధి యందు ప్రతి బుధవారం విశేషంగా జరుగుతున్న అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**హైదరాబాద్ పెన్ పవర్:**జంగారెడ్డిగూడెం అశ్వరావుపేట రోడ్లో హై స్కూల్ వద్ద వేంచేసి ఉన్నశ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ సన్నిధిలో స్వామివారి అన్న ప్రసాద వితరణ కమిటీ వారిచే జరిగిన కార్యక్రమానికి
శ్రీలి ఉమామహేశ్వరి మరియు నందమూరి తారక రామారావు గారి పుట్టినరోజు సందర్భంగా వారి అభిమాని
కానూరి నాగేశ్వరావు సహకరించినారని సుమారుగా 1600 మంది స్వామివారు భక్తులకు అన్న ప్రసాదము అందించమని
కార్యక్రమం అంతా దిగ్విజయంగా స్వామివారి సన్నిధిలో పూర్తయిందని సహకరించిన దాతలకు స్వామివారి ప్రతిమ అందజేసి సత్కరించి స్వామివారి ప్రసాదం అందించి చిరు సన్మానము చేసినామని కమిటీ సభ్యులు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో శ్రీధరాల శ్రీనివాస్ , చల్లా వరప్రసాద్ , చెన్నూరి శివాజీ కృష్ణ , రవీందర్ రెడ్డి
కోటగిరి లక్ష్మీ ప్రసన్న పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ఈ మొత్తం ఆర్గనైజింగ్ చేస్తున్న కానూరి గంగాధరరావు మీడియా కు తెలియజేశారు.

# అక్రమ షెడ్ల నిర్మాణాలపై పట్టింపేది..?

- **భారీ షెడ్ లకు భారీగా ముడుపులు!...:**
- **ప్రజావాణి పిర్యాదులపై చర్యలు శూన్యం!:**
- **అధికారుల పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు!:**
- **ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు:**

**హైదరాబాద్ పెన్ పవర్:**అక్రమాలకు పాల్పడే కొందరు అవినీతి అధికారులు,సిబ్బందిపై ఇటీవల ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నా కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి జాడ్యానికి అడ్డుకట్ట వేయడం ఎవరి తరం కావడం లేదు! అవినీతికి అలవాటు పడ్డ కొందరు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ తిలాపాపం తలా పిడికెడు అన్నచందంగా అందినకాడికి దండుకుంటున్నారు! తద్వారా ప్రభుత్వ లక్ష్యం నీరుగారటమే కాకుండా అధికారుల పనితీరు తో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి అపవాదు తీసుకొచ్చేలా వుంది!కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు ఓ వైపు అక్రమ నిర్మాణాలకు అండగా వుంటూ మరో వైపు ప్రభుత్వం ఇచ్చే జీతభత్యాలు తీసుకుంటూ ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ప్రధానంగా సుభాష్ నగర్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు, సిబ్బంది చూసి చూడనట్టగా వదిలేస్తున్నారు.



**భారీ షెడ్ లకు భారీగా ముడుపులు!:**
సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని అపురూప కాలనీ లో మోడీ బిల్డర్స్ వెలుపల కొందరు నిర్మాణదారులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిరాటంకంగా భారీ షెడ్ల నిర్మాణం చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు.? ఈ అక్రమ షెడ్ల నిర్మాణాలకు గాను కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు, ఈ ప్రాంతంలో పని చేసే సిబ్బందికి పెద్ద మొత్తం లో ముడుపులు అందాయని,అందుకే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదిలేస్తున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు!
**అంతా ఆయన కనుసన్నల్లో!:** కుత్బుల్లాపూర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న ఓ అధికారి తమ పరిధిలో జరిగే ప్రతి అక్రమ నిర్మాణానికి అండగా వుంటున్నాడని విమర్శలు వెళువెత్తుతున్నాయి. ఏదైనా అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు పిర్యాదు చేసినా, ప్రజావాణిలో వినతులు ఇచ్చినా సదరు నిర్మాణదారులతో ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం నామమాత్రంగా ఒక్క నోటీసు ఇచ్చి నిర్మాణ పనులు వేగంగా చేసుకోవాలని వారికి ఉచిత సలహాలు ఇస్తున్నారని వినికిడి. అధికారి అక్రమర్జన తంతంగం తెలియని స్థానికులు ఇచ్చే పిర్యాదులు, వినతి పత్రాలు చెత్త డబ్బాలకే పరిమితం అవుతున్నాయి కానీ ఏ ఒక్క అక్రమ నిర్మాణం పై చర్యలు ఉండటం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అపురూప కాలనీలో చేపడుతున్న అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# మత్స్య కార్మికులకు చేప పిల్లల బదులు నగదు బదిలీ చేయాలి...

- **జూన్ 10న జరుగు ధర్నాను జయప్రదం చేయండి**
- **జిల్లా అధ్యక్షుడు జి.బాలయ్య**

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు జి.బాలయ్య అధ్యక్షతన బుధవారం పెబ్బేరు మండల కేంద్రంలో మత్స్య సహకార సంఘం భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ...గత ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలు ఇచ్చేది. నాటి చేప పిల్లలు నాణ్యతమైనవి కాకుండా ఉండడం వలన చేప పెరగకపోవడం వలన ప్రతి మత్స్యకార సొసైటీ మత్స్యకారులు లక్షల రూపాయలు నష్టపోయారు.అంతేకాకుండా ప్రభుత్వం కేటాయించిన కోట్ల రూపాయలు మధ్య దళారీ టెండర్ల మూలంగా ప్రభుత్వ ఖజానాకు గండి పడింది. కాబట్టి ఇప్పటి ప్రభుత్వం ప్రతి మత్స్య సహకార సంఘాలకు,

చేప పిల్లల బదులు ప్రతి మత్స్య సొసైటీకి పది లక్షల రూపాయలకు తగ్గకుండా నగదు బదిలీ చేయాలని మరియు ఇతర వృత్తిదారుల మాదిరిగానే 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్య కారులు మరియు మత్స్య కార్మికునికి నెలకు 5000 రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలి , భూమిలేని మత్స్యకారులకు మత్సబంధువు కింద ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున ఇవ్వాలి, మత్స్యకారులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మత్స్య కారులు మత్స్య కార్మికులు చనిపోతే మత్స్య బీమా పథకం కింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలని మరియు జిల్లాలో ఉన్న చెరువులు, కుంటల సిక్కిం భూములతో సహా ధనికులు కబ్జాలకు గురి చేస్తున్నారు.ఇట్టి వాటిని అరికట్టుటకు ప్రతి చెరువు ను రీస్ సర్వే చేసి హద్దులు ఏర్పరచాలని మరియు స్థానిక మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంఘం ఆధ్వర్యంలో జూన్ 10వ తేదీన ఉదయం 11 గంటలకు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో మత్స్యకారులు వందలాదిమంది ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు,జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.నిరంజన్,సహాయ కార్యదర్శి జి.మహేష్,జిల్లా కమిటీ సభ్యులు కురుమూర్తి,కే.ఆనంద్,నారాయణ,రాముడు,మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యామిలీ సర్టిఫికెట్?కు లక్ష రూపాయలా..? లంచం తీసుకుంటూ అడ్డంగా బుక్కైన ముషీరాబాద్ ఆర్ ఐ..!



**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రభుత్వ ఉద్యోగం.. మంచి జీతం.. ఇది చాలదన్నట్లు అక్రమ సంపాదన కోసం టేబుల్ కింద చెయ్యి పెట్టే అధికారులు అక్కడో ఇక్కడో బయటపడుతూనే ఉన్నారు. ఏసీబీ అధికారులు దాడులు చేసి సస్పెండ్ చేస్తున్నా.. కొందరిలో మార్పు రావడం లేదు. బుధవారం (మే 28) లంచాలకు మరిగిన ఆర్ ఐ ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.

హైదరాబాద్ ముషీరాబాద్ నియోజవర్గం లోయర్ ట్యాంక్ బండ్ లోని ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ ఐ ని అదుపులోకి తీసుకున్నారు ఏసీబీ అధికారులు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ మంజూరు చేయడం కోసం 25 వేల రూపాయల లంచం తీసుకుంటున్న స్పెషల్ ఆర్ ఐ మహేష్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సర్టిఫికెట్ జారీ చేసేందుకు మొత్తం – రూ. 1 లక్ష 10 వేలు లంచం డిమాండ్ చేయగా.. 25 వేలు ముందుగా ఇవ్వాలని ఒప్పందం చేసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు నిఘా వేసి రూ.25 వేలు తీసుకుంటుండగా అదుపులోకి తీసుకున్నారు.

క్యాంటీన్లో నెల జీతంపైన పనిచేసే జి రామకృష్ణ అనే వ్యక్తి ఫ్యామిలీ సర్టిఫికెట్స్ కోసం అప్లై చేసి ముషీరాబాద్ తహసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ ఆర్ ఐ మహేష్ ను కలిశారు. దీనితో సదరు ఆర్ ఐ తనకు లక్షా 10 వేలు వేలు ఇస్తేనే సర్టిఫికెట్ వస్తుందని చెప్పాడు. దీంతో కంప్లైంట్ దారుడు ఏమి చేయలేక డిమాండ్ చేసిన మేరకు ఒప్పుకుని ముందుగా రూ.25 వేలు ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. బుధవారం (మే 28) ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు ఆర్ఐ మహేషన్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ మాట్లాడుతూ.. "క్యాంటీన్ లో పని చేసే వ్యక్తి బంధువులు చనిపోయారు. వారు బ్యాంకులో కుదువ పెట్టిన బంగారాన్ని విడిపించేందుకు డబ్బులు కట్టగా.. ఫ్యామిలీ సర్టిఫికెట్ ఉంటేనే ఇస్తామని బ్యాంకు అధికారులు చెప్పారు. దీంతో వాళ్లకు ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇప్పించేందుకు ఆన్ లైన్ లో అప్లై చేసుకున్నారు. అయితే సంబంధిత సెక్షన్ ఆర్ ఐ.. అప్లికేషన్ ఫామ్స్ తీసుకుని.. సర్టిఫికెట్ కోర్టు నుంచి రావాలంటే ఆలస్యం అవుతుందని.. తాను తొందరగా సర్టిఫికెట్ వచ్చేలా చేస్తానని చెప్పాడు. అందుకోసం లక్షా 20 వేల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పాడు. తను క్యాంటీన్ నడిపే వ్యక్తినని, నెలకు పది వేలు సంపాదించే తాను అంత డబ్బు చెల్లించుకోలేనని చెప్పడంతో లక్ష రూపాయలకు తగ్గించాడు ఆర్ఐ. దీంతో ఆ కంప్లైంట్ దారుడు మమ్మల్ని సంప్రదించడంతో.. నిఘా ఉంచి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాం" అని డీఎస్పీ శ్రీధర్ తెలిపారు.

రెవెన్యూ ఖన్ స్పెక్టర్ (ఆర్ఐ) ని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు.. ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించారు. ఎమ్యార్వో కార్యాలయంతో పాటు మహేశ్ నివాసంలో సోదాలు చేశారు అధికారులు. ఆర్ఐ మహేశ్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

## పాక్ సరిహద్దుల రాష్ట్రాల్లో.. మే29న సివిల్ డిఫెన్స్ మాక్‌డ్రిల్




**హైదరాబాద్ పెన్ పవర్:**భారత్, పాక్ మధ్య కాల్పుల విమరణ ఒప్పందం ఉన్నప్పటికీ సరిహద్దు రాష్ట్రాల్లో కేంద్రం భద్రతపై పటిష్టమైన చర్యలు చేపడుతోంది. ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాక్ లోని ఉగ్రస్థావరాలపై భారత్ దాడులు జరిపిన కొన్ని వారాల తర్వాత మరోసారి పాక్ సరిహద్దు రాష్ట్రాలలో ప్రజలను అప్రమత్తం చేసేందుకు మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు. గురువారం( మే20) జమ్మూకాశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్?లలో సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఏప్రిల్22న పహల్గాంలో ఉగ్రదాడి..26మంది టూరిస్టులను కాల్చిచంపిన తర్వాత భారత్..ఆపరేషన్ సింధూర్?లో భాగంగా పాక్?లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసింది..ఈ దాడుల్లో దాదాపు 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు.ఈ క్రమంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలు నేపథ్యంలో ఇదివరకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. ఒకవేళదాడులు జరిగితే ఎలా స్పందించాలనేదానిపై అవగాహన కల్పించారు. అయితే ఇది జరిగిన కొన్ని వారాల తర్వాత మరోసారి సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారు.

ఈ మాక్ సెషన్ లో చొరబాటుదారులను ఎలా ఎదుర్కొవాలి, ప్రాణనష్టం జరగకుండా ప్రజలను ఎలా తరలించాలి, దాడి జరిగితే ఎలా స్పందించాలి అనే విషయాలపై అవగాహన కల్పించనున్నారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశవ్యాప్తంగా భద్రతా సంస్తలు అప్రమత్తంగా ఉంది దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొనే చర్యలు ముమ్మరం చేశాయి.

## మేలో సున్నా స్థాయికి పడిపోయిన యూనిట్ విద్యుత్ ధరలు.. సామాన్యులకు బిల్ భారం తగ్గుతుందా..?



**హైదరాబాద్ పెన్ పవర్:**మే నెలలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వాస్తవానికి ఈ సమయంలో ఎండలు దంచికొట్టాల్సి ఉండగా.. అనూహ్యంగా రుతుపవనాలు ఈ ఏడాది ముందుగానే దేశంలోకి ఎంట్రీ ఇచ్చాయి. మే నెలలో చల్లబడిన వాతావరణం ఊహలకు అందని స్థాయిలో పవర్ డిమాండ్ పడిపోవటానికి కారణమైంది. దీంతో స్పాట్ మార్కెట్ ఇండియన్ పవర్ ఎక్స్ఛేంజీల్లో విద్యుత్ ధరలు యూనిట్ కి మార్చి నెలలో ఉండాల్సిన దానికంటే సగటున 25 శాతం పడిపోయాయి. దీంతో ఈ ఏడాది మార్చిలో పవర్ యూనిట్ ధరలు దాదాపుగా సున్నాకు దగ్గరకు చేరుకున్నాయని వెల్లడైంది. వాస్తవానికి వర్షాలతో చల్లబడిన వాతావరణం కారణంగా ఎండ వేడిమి నుంచి ఉపశమనం కోసం వాడే ఏసీలు, కూలర్లు, ఫ్రీజర్ల డిమాండ్ ఒక్కసారిగా తగ్గిపోవటమే ధరల పతనానికి కారణంగా ఉంది. వాస్తవానికి ఈ ఏడాది సమ్మర్లో విద్యుత్ డిమాండ్ మే నెల పీక్ సమయంలో 266 గిగావాట్లకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. దీనికి తగినట్లుగా పవర్ కంపెనీలు, ప్రభుత్వాలు తగిన ఏర్పాట్లు కూడా చేసుకున్నాయి. కానీ సడెన్ వర్షాలతో వాతావరణ మార్పుల కారణంగా పీక్ డిమాండ్ కేవలం 231 గిగావాట్లుగా నమోదైంది. మొత్తానికి ఏడాది ప్రాతిపదికన మే నెలలో పవర్ డిమాండ్ 4 శాతం దేశంలో తగ్గింది. ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ కంటే ఉత్పత్తి అధికంగా ఉండటంతో ఎక్స్ఛేంజీల్లో పవర్ ధరలు పడిపోయాయని ఐఈఎక్స్ ఎండీ రోహిత్ బజాజ్ పేర్కొన్నారు. వాస్తవానికి ఇలా అవసరానికి మించి విద్యుత్ ఉత్పత్తి భారతదేశంలో చాలా అరుదుగా కనిపించే పరిస్థితి అని బజాజ్ అన్నారు. ఈ నెలలో ఐఈఎక్స్ లో సగటు పగటి పూట యూనిట్ విద్యుత్ ధర యూనిట్ 56 పైసలుగా నమోదైంది. అలాగే మే 25న ఉదయం నుంచి మధ్యాహ్నం సమయంలో అనేక సార్లు యూనిట్ ధర సున్నాకు దగ్గరకు పడిపోయాయి. మొత్తం మీద మే 25 తేదీన సగటు విద్యుత్ రోజువారీ ధర రూపాయి 53 పైసలుగా నమోదైంది.

ఈ క్రమంలో దేశంలోని విద్యుత్ పంపిణీ చేసే డిస్కంలు బొగ్గుతో నడిచే థర్మల్ విద్యుత్ పవర్ కాకుండా తక్కువ ఖర్చుకు లభించే రెన్యూవబుల్ ఎనర్జీని కొనుగోలు చేయటానికి ఎక్కువగా ఇష్టపడ్డాయి. దీనికి కారణంగా అనూహ్యంగా అవసరానికి మించి ఎక్కువ విద్యుత్ వీటి నుంచి ఉత్పత్తి కావటమే. అయితే తగ్గిన ఈ ధరలు సామాన్య వినియోగదారులకు బదిలీ చేయబడవు.

ప్రజలు ప్రతి నెల మాదిరిగానే శ్లాబ్ రేట్ల ప్రకారం తమ కరెంట్ బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకైతే విద్యుత్ డిమాండ్ ఊహించినదాని కంటే తక్కువగానే ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే తక్కువగా ఉన్న విద్యుత్ ధరలతో దేశంలో రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ పేర్కొంది. ఈ పరిస్థితులు వాటిని నిరుత్సాహ పరుస్తాయని బ్రోకరేజ్ వెల్లడించింది.